రాడార్ సెంటర్ వద్దే..వద్దు

❑ ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని ఇచ్చేందుకు వెళ్లిన స్థానికులు ❑ అడ్డుకున్న అనుచరులు.. ఇరువురి మధ్య గొడవ

ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డితో మాట్లాడుతున్న స్థానికులను బయటికి పంపిస్తున్న పోలీసులు

పూడూరు, ఫిబ్రవరి 6 : దామగుండం అటవీ ప్రాంతంలో నేవీ రాడార్ సెంటర్ వద్దే..వద్దని.. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో జరిగిన రైతుమేళా సమావేశానికి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి హాజరు కాగా..గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, సుబాన్, బుచ్చయ్య, సత్యనందస్వామి, వెంకట్‌రెడ్డితోపాటు పలువురు రార్ సెంటర్ ఏర్పాటును రద్దు చేయాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పేర్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు ఇచ్చేందుకు వెళ్లారు. ఆ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే స్థానికంగా మానవులతో పాటు, జీవరాశుల మనుగడకు ముప్పు కలుగుతుందని ఆయనతో వాదించారు. అక్కడే ఉన్న ఎమ్మెల్యే అనుచరులు ఒక్కసారిగా పైకి లేచి వినతిపత్రం ఇవ్వకుండా అడ్డుకున్నారు. దీంతో స్థానికులకు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అనుచరులకు మధ్య గొడవ జరిగింది. నేవీ రాడార్ సెంటర్ ఏర్పాటుకు ఎమ్మెల్యేనే ప్రోత్సహిస్తున్నారని గ్రామస్తులు ఆందోళన చేశారు. పోలీసులు వారిని అక్కడి నుంచి పంపించారు.

ఎమ్మెల్యేను గ్రామాల్లో తిరుగనివ్వం..

నేవీ రాడార్ సెంటర్ ఏర్పాటుకు 2,900 ఎకరాలు, దామగుండం ఆలయానికి చెందిన 28 ఎకరాల భూములను ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ముందుండి నేవీ అధికారులకు అప్పగించి..తనకు ఏమీ తెలియదని చెప్పడంపై బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం మండిపడ్డారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సామరస్యంగా గ్రామస్తులతో కలిసి ఈ ప్రాంతంలో నేవీ రాడార్ కేంద్రం వద్దని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్తే ఆయన అనుచరులు రౌడీల వ్యవహరించారన్నారు. ఈ ప్రాంతంలో రాడార్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ఎమ్మెల్యేను గ్రామాల్లో తిరుగనివ్వమని ఆయన హెచ్చరించారు. సమావేశంలో బుచ్చయ్య, పాండు, జంగయ్య, సుబాన్ పాల్గొన్నారు.

రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలి

- ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పూడూరు, ఫిబ్రవరి 6: రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు పొందాలని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పూడూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ, ఇఫ్‌కో ఆధ్వర్యంలో కిసాన్ మేళా నిర్వహించారు. వివిధ స్టాల్స్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పొలం మట్టిని పరిశీలించి అనుకూలమైన పంటలు సాగు చేయాలన్నారు. నూతన వ్యవ సాయ సాగు విధానంపై దృష్టి పెట్టాలన్నారు. వివిధ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పరిశోధన సంస్థలు ఉత్పత్తుల స్టాల్స్‌ను ఏర్పాటు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి, క్రీడ శాస్త్రవేత్తలు నిర్మల, నర్సింహులు, సంజీవ్‌రెడ్డి, ఏజీకేరెడ్డి, జె. రోహిత్, అన్‌షిద, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

• తాండూరు నియోజకవర్గానికి రూ. 13 కోట్లు నిధులు మంజూరు • చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే బుయ్యాని



లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి

తాండూరు, ఫిబ్రవరి 6: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తాండూరు క్యాంపు కార్యాలయంలో యాలాల మండలానికి సంబందించిన 57 మంది లబ్ధిదారులకు రూ. 57,06,612 విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ విద్య, వైద్య రంగాల్లో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తామన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో, విద్యాలయాల్లో కార్పొరేట్‌కు దీటుగా సౌకర్యాలు కల్పించి మెరుగైన సేవలు అందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. తాండూరుకు సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. ఎంజీఎన్‌ఆర్, ఈజీఎస్ ద్వార తాండూరు నియోజకవర్గానికి రూ.13 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

పెద్దేముల్ : ఎన్నికల్లో ఇచ్చినమాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలు అమలు చేశామని, వచ్చేనెల మార్చి ఒకటో తేదీ నుంచి రూ.500 కే గ్యాస్ సిలిండర్, అర్హులైన ప్రతి లబ్ధిదారులకు 200 యూనిట్ల కరెంట్‌ను ఉచితంగా అందించనున్నామన్నారు. ఇండ్లులేని వారికి రూ.5 లక్షలు, అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ.2500 కూడా త్వరలో అమలు చేయనున్నామన్నారు. త్వరలో మెగాడీఎస్సీ, 15 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు రానున్నాయన్నారు. మార్చిలో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకంలో భాగంగా రూ.1,00,116 తోపాటు, తులం బంగారం కూడా ఇవ్వనున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అనురాధ, వైస్‌ఎంపీపీ మధులత, జడ్పీటీసీ ధారా సింగ్, కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్ము మాణెమ్మ, ఎంపీటీసీలు లొంకనీలు, శంకర్, మండల కోఆప్షన్ సభ్యుడు నసీరోద్దీన్, నాయకులు మహిపాల్‌రెడ్డి,జితేందర్‌రెడ్డి, గోపాల్, శోభమ్మ, లొంకనర్సింహులు, డీవై నర్సింహులు, రియాజ్, మైపూజ్, లాల్‌రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, ఎల్లారెడ్డి, ఆనందంచారి, పెండ్యాల ప్రవీణ్‌కుమార్‌గుప్తా, తహసీల్దార్ కె. కిషన్, ఆర్‌ఐరాజురెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వేణు, జూనియర్ అసిస్టెంట్‌లు అవినాశ్ ,మహేశ్, రమేశ్‌పాల్గొన్నారు.

పెద్దేముల్ : చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఆయా గ్రామాల లబ్ధిదారులు

❑ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వికారాబాద్, ఫిబ్రవరి 6 : అసెంబీ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల అన్నారు. మంగళవారం 15వ ఆర్థిక సంఘం నిధులతో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు కొత్రేపల్లిలో మురుగు నీటి కాలువ పనులకు, రూ.13 లక్షల నిధులతో కొత్రేపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో వాటర్ పైప్ లైన్ పనులు, 16వ వార్డు గంగారంలో యూజీడీ పైప్ లైన్ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేశ్‌కుమార్, స్థానిక కౌన్సిలర్లు ప్రవళికా కృష్ణ, రాజ్యలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, సందీప్, యాదగిరి, రాజు, హన్మంతు, శ్రీకాంత్, మాధవ రెడ్డి, మహేందర్ రెడ్డి, శేఖర్, అర్చన, జంగీర్, ఉస్మాన్, రాములు, బాలకృష్ణ, విజయ్ పాల్గొన్నారు.

❑ ఆరోగ్య రథం సేవలు ప్రారంభం

పరిగి, ఫిబ్రవరి 6 : పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించే లక్ష్యంతోనే చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి ఆరోగ్య రథం ద్వారా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని పరిగి జడ్పీటీసీ బి.హరిప్రియ తెలిపారు. ఎంపీ రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న ఆరోగ్య రథం కార్యక్రమాన్ని మంగళవారం పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామంలో జడ్పీటీసీ ప్రారంభించారు. ఈ కార్యక్ర మాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పద్మమ్మ, మాజీ సర్పంచ్ అశోక్‌వర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టెంకాయల వేలం వాయిదా

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 6 : దుద్యాల మండలం పోలేపల్లి ఎల్లమ్మ జాతరలో టెంకాయలు అమ్ముకునేందుకు మంగళవారం నిర్వహించిన వేలంపాట వాయిదా పడింది. వేలం పాటలో పాల్గొనే వ్యాపారులు తక్కువ సంఖ్యలో హాజరైనందున వేలాన్ని వాయిదా వేసినట్లు ఆలయ మేనేజరు రాజేందర్‌రెడ్డి తెలిపారు. తదుపరి వేలం పాట ఎప్పుడు నిర్వహించేది తెలియజేస్తామని ఆయన తెలిపారు.

12న జాతీయ నులిపురుగుల నివారణదినోత్సవం

కులకచర్ల, ఫిబ్రవరి 6: ఈ నెల 12న నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది సిద్ధం కావాలని కులకచర్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మాధురి, సీహెచ్‌వో చంద్రప్రకాశ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆశకార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఏఎన్‌ఎంలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 12న నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కాలేజీల్లో ఆల్బెండ జోల్ ట్యాబ్లెట్స్ వేసేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. 1 నుంచి 2 సంవత్సరాల పిల్లలకు సగం ట్యాబ్లెట్, 3 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు ఒక ట్యాబ్లెట్ వేయాలని సూచించారు. ట్యాబ్లెట్ అన్నం తిన్న తరువాత వేయాలని సూచించారు.

కులకచర్ల, చౌడాపూర్ మండలాల్లో 14119 మంది పిల్లలు ఉన్నారని వారిలో ఆడ పిల్లలు 7064 మంది ఉన్నారని, 7055మంది మగపిల్లలు ఉన్నారని తెలిపారు. ట్యాబ్లెట్ వేసుకోవడం వలన రక్తహీనత నుంచి బయట పడటం, చదువు పట్ల ఏకాగ్రత పెంచడం, పోషకాహార లోపం నుంచి బయట పడటం, ఆకలి కావడం వంటి లాభాలు ఉన్నాయని తెలిపారు. 12వ తేదీ ట్యాబ్లెట్ వేసుకోని పిల్లలకు 19వ తేదీన తిరిగి వేయనున్నట్లు తెలిపారు.ఇందులో 40 మంది ఆశాకార్యకర్తలు 65 మంది అంగన్‌వాడీ టీచర్లు పాల్గొంటారని అన్నారు.

సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి డాక్టర్ మాధురి

ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ అధికారి హరిత, పీహెచ్‌ఎన్ రత్నలత, సూపర్ వైజర్స్ యాదమ్మ, విజయలక్ష్మి, స్టాఫ్‌నర్స్ ఫాతిమా, హెల్త్ అసిస్టెంట్‌లు వెంకటయ్య, అంజు, ఏఎన్‌ఎంలు సుజాత, రత్నమ్మ, వెంకటమ్మ, జంగమ్మ, సుజాత, మంగమ్మ, భారతమ్మ, శ్రీలత, జ్యోతి, మైబమ్మ, ఫార్మాసిస్ట్ నవీన్, రమేశ్, ప్రశాంత్, శ్రీనివాస్, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

❑ బాల్క సుమన్‌పై ఫిర్యాదు

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మర్పల్లి, ఫిబ్రవరి 6: సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రవీందర్ సాగర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల నాయకులతో కలిసి ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఖలీముద్దీన్, రాచన్న, రఫీయుద్దీన్, జనార్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సాయిబాబా, శ్రీనివాస్, మహిపాల్ పాల్గొన్నారు

ఇబ్రహీంపట్నం రూరల్, ఫిబ్రవరి 6 : ఈ నెల 3, 4 తేదీల్లో కర్ణాటక రాష్ట్రంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ఇబ్రహీంపట్నానికి చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారు. కరాటే కోచ్ మాస్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వై అక్షిత, జోత్స్న, శ్రీనిత్‌కుమార్, సాత్విక్, ప్రియాంక, గీతేశ్వర్, హర్షరెడ్డి ప్రతిభ చూపారు.ముఖ్య అతిథిగా హాజరైన యాక్టర్ సుమన్ తల్వార్ ఈ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు శ్రీనివాస్, వెంకటేశ్, మహేశ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల దగ్గర బోర్డులు తప్పనిసరి

కులకచర్ల, ఫిబ్రవరి 6 : రేషన్ దుకాణాల దగ్గర తప్పని సరిగా బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని కులకచర్ల తహసీల్దార్ మురళీధర్ తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డీలర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మం డలంలోని ప్రతి రేషన్ దుకాణంలోనూ బోర్డులు తప్పనిసరిగా పెట్టాలని సూ చించారు. ఈ నెల చివరి వరకు రేషన్ లబ్ధిదారులు తమ రేషన్ కార్డులో ఉన్న సభ్యుల వివరాలు కేవైసీ అప్‌డేట్ చేసుకోవాలన్నారు. ప్రతి రేషన్ దుకాణంలో రిజిస్టర్లు తప్పని సరిగా రాసి ఉండాలని తెలిపారు. రేషన్ పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎన్ ఫోర్స్‌మెంట్ డీటీలు ఆశీశ్, గణపతి, డీలర్లు పాల్గొన్నారు.

డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ మురళీధర్

సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం

ధారూరు, ఫిబ్రవరి 6: మండల పరిధిలోని పులిచింతల మడుగు తండాలో గ్రామ పంచాయతీ సర్పంచ్ సునీతాశంకర్‌నాయక్, వార్డు సభ్యులకు తండావాసులు మంగళవారం సన్మానం చేశారు. ఫిబ్రవరి ఒకటితో వారి పదవీకాలం ఐదు సంవత్సరాలు పూర్తి కావడంతో వారికి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి సన్మానం చేశారు.



పెద్దేముల్, ఫిబ్రవరి 6 : సగర (ఉప్పర)లు కలిసికట్టుగా ఉంటూ మరింత రాణించాలని సగర సంఘం తాండూరు అధ్యక్షులు ఉప్పరి అనంతరాం అన్నారు.మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో ముగ్గురు వార్డు సభ్యులు, ఒక సర్పంచ్, ఒక ఎంపీటీసీ సగర కులానికి చెందిన వారు. పదవీకాలం ముగియడంతో సర్పంచ్ రేగొండి శ్రావణ్‌కుమార్, వార్డు సభ్యులు యాదప్ప, శ్రీనివాస్,నీలమ్మలను సంఘం తరపున సన్మానిం చారు. కార్యక్రమంలో ఉప్పరి మల్లేశం, మంబాపూర్ సగర సంఘం అధ్యక్షుడు పుల్లప్ప, ఎంపీటీసీ యాలాటి శ్రీనివాస్, ఉప్పరి రవీందర్, అశోక్‌బాబు, రేగొండి నర్సింహులు, శాంత్‌కుమార్ పాల్గొన్నారు.

శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

అధికారులకు సూచనలు చేస్తున్న ప్రత్యేక అధికారి కోటాజీ

దోమ, ఫిబ్రవరి 6: గ్రామాల్లో శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారి కోటాజీ అన్నారు. మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంతో ప్రత్యేక అధికారులు, వివిధ గ్రామ పంచాయతీ కార్య దర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వ యం తో పని చేసి ప్రజలకు తాగునీరు, శానిటేషన్, వీధి ధీపాలు తది తర అవసరాలకు ఎలాంటి ఆటంకం కలుగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు ఉంటా యని, అధికారులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం, తహసీల్దార్ పురుషోత్తం,డీటీ నర్సింహులు, ఏవో ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త సమ్మె

నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

మణికొండ, ఫిబ్రవరి 6: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ఉద్యోగ, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు దేశవ్యాప్త సమ్మెను నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ మండల కన్వీనర్ డప్పు నవీన్‌కుమార్ అన్నారు. గండిపేట మండలం నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో ఫిబ్రవరి 16వ తేదీన నిర్వహించే దేశవ్యాప్త సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం కార్మికులతో సంతకాల సేకరణ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మే నిర్వహిస్తున్నామన్నారు.

కాంట్రక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానం రద్దు చేసి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం 26 వేలు నిర్ణయించాలని, కేంద్ర ప్రభుత్వం అక్రమంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌లో మున్సిపల్ కార్మికులు, స్వచ్ఛ ఆటో డ్రైవర్లు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మైపాల్, కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, హైమద్, వంశీ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు

బడంగ్‌పేట, ఫిబ్రవరి 6: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాత గ్రామంలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మంగళవారం పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా పనులు చేపట్టరాదన్నారు. నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాంట్రాక్టర్, అధికారులను హెచ్చరించారు. అభివృద్ధి పనులు జరుగుతున్న క్రమంలో అధికారులు తూ.చ. తప్పకుండా చూడవలసిన బాధ్యత వారిపై ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

కుళ్లిన స్థితిలో మృతదేహం లభ్యం

పెద్దేముల్, ఫిబ్రవరి 6: కుళ్లిపోయి గుర్తు పట్టలేని స్థితిలో మృతదేహం లభించిన సంఘటన మండల పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆత్కూరు తండా సమీపంలోని మూత పడిన క్వారీ సమీపంలో మృతదేహం ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, సంఘటన స్థలానికి చేరుకొని మృతుని వద్ద లభించిన ఆధారాలతో మృతుడు బషీరాబాద్ మండలం నావంగ్గి గ్రామానికి చెందిన వడ్ల వీరేశం చారి(40)గా గుర్తించారు. కొన్ని సంవత్సరాల క్రితం తలకు బలమైన గాయం కావడంతో మతి స్థిమితం కోల్పోయాడు. గత నెల సంక్రాంతి పండగ రోజు ఇంటి నుంచి వెళ్లిపోయిన వీరేశం ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మృతుడి వద్ద లభించిన ఆధారాలతో సరిపోల్చి వీరేశం చారిగా గుర్తించారు. మృతుడి సోదరుడు శ్రీనివాస చారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కాశీనాథ్ తెలిపారు.

దరఖాస్తులు ఆహ్వానం

కులకచర్ల, ఫిబ్రవరి 6 : కులకచర్ల కస్తూర్బా గాంధీ పాఠశాలలో మహిళా కుక్ కోసం మండలానికి చెందిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో అబీబ్‌హైమద్ తెలిపారు. ఏడవ తరగతి వరకు చదువుకొని 18 నుంచి 45 సంవత్సరాల మధ్యవయస్సు ఉండాలన్నారు. దరఖాస్తులు చేసుకోవాల్సిన వారు ఈ నెల 12 వరకు కులకచర్ల కేజీబీవీ పాఠశాలలో ఉదయం 10 నుంచి 4 గంటల లోపు ఎస్‌వో దేవికి దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో దేవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్నీ గమనించగలరు.

PUBLIC NOTICE
Date: 09-02-2024
Sub:- Invitation for Comments on the Plastic Waste Recycling Project by Kundana Techno Tex Pvt. Ltd.
Comments are invited on Kundana Techno Tex Private Limited's proposed Plastic Waste Recycling Project at Survey No. 190, Chandanvelly Village, Shabad Rangareddi-509217, Telangana. A public meeting will be held on 09/02/2024 at 11 AM at the project site. Written inputs can be submitted within the next 7 days to the project address or emailed to mdo@pashupatigrp.com.

బహిరంగ ప్రకటన
తేది: 05-02-2024
సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా సమాచారమివ్వునది ఏమనగా నా క్లయింట్/లు దిగువ షెడ్యూల్ నందు వివరించబడిన భూముల కొనుగోలుకు సంబంధించి సదరు భూముల యజమానితో ఒప్పందం చేసుకోవడం జరిగింది. భూముల వివరాలు మరియు యజమాని పేరు షెడ్యూల్ నందు వివరించబడినవి. నా క్లయింట్/లు పాక్షిక అమ్మక ప్రతిఫలాన్ని కూడా చెల్లించడం జరిగింది. ఒకవేళ ఎవరైనా వ్యక్తి షెడ్యూలు నందు వివరించబడిన భూముల నందు ఏదైనా హక్కు, వాటా, టైటిల్, క్లెయిమ్, స్వాధీనత లేదా ఏ రకమైన ఆసక్తిని కలిగి ఉన్నచో వారు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి ఏడు (7) రోజులలోగా సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారుని సంప్రదించగలరు. ఏడు (7) రోజుల నిర్దిష్ట కాలవ్యవధిలోగా ఏ విధమైన క్లెయిమ్స్ రానిపక్షంలో ఏ వ్యక్తికి సదరు షెడ్యూల్ భూములనందు ఏ విధమైన హక్కు లేదా క్లెయిమ్ లేదని భావించబడుతుంది మరియు నా క్లయింట్/లు మొత్తం అమ్మకం ప్రతిఫలాన్ని చెల్లించి సేల్ డీడ్స్/AGPA వంటి అవసరమైన డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరుగుతుంది. ఆ తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ విధమైన క్లెయిమ్స్ అంగీకరించబడవు.
షెడ్యూల్

సర్వే నెం.	విస్తీర్ణం ఎ. గుం.	ప్రదేశం	యజమాని పేరు
655/ఉ 1/2	0-07	మంఖాల్ గ్రామం, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లా.	జటోత్ రత్నా బాయ్, భర్త: J. బాల్యా నాయక్, R/o. # 310, డోయెన్స్ టౌన్‌షిప్, అలింద్ ఎదురుగా, శేరిలింగంపల్లి గ్రామం & మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-500 019.
664/ఈ/1/1/2	0-10		
664/ఈ/1/2	0-09		
664/ఈ/2	0-10		
665/ఉ1	0-20		
665/ఉ2	0-20		
665/ఊూ/2	0-36		
665/చ/3	1-00		

సం/- (V.మనోహర్ రావు), అడ్వకేట్
ప్లాట్ నెం. 399, రోడ్ నెం.81, ఫేజ్-3, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500 033. ఫోన్: 9346472367.